నిజాయితీ ఉంటే రాజీనామా చేయాలి

- దమ్ముంటే మళ్లీ పోటీ చేసి గెలవాలి
- టీడీపీకి అమ్ముడుపోయిన కార్పొరేటర్లకు మేయర్ గంగాడ సుజాత సవాల్
- ఇలాంటి ప్రలోభాల వల్లే గత ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు గుణపాఠం చెప్పారని ధ్వజం
- ప్రస్తుతం దామచర్ల మళ్లీ అదే కొనసాగిస్తున్నాడని, ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు
- తామంతా వైఎస్సార్ సీపీ జెండా, వాసన్న అండతోనే గెలిచామని, బాలినేని వెంటే ఉంటామని స్పష్టం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత, పక్కన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

ఒంగోలు: వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీకి అమ్ముడుపోయి ఆ పార్టీలో చేరిన కార్పొరేటర్లకు నీతి, నిజాయితీ ఉంటే వెంటనే రాజీనామా చేసి మళ్లీ పోటీచేసి గెలవాలని నగర మేయర్ గంగాడ సుజాత సవాల్ విసిరారు. శనివారం సాయంత్రం స్థానిక బాలినేని నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు 23 మంది వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంతో ఆ పార్టీకి 2019 ఎన్నికల్లో ప్రజలు చెంపచెళ్లుమనిపించారన్నారు. కానీ, నేడు అదే బాటలో పయనిస్తూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లను సంతలో పశువుల్లా రూ.20 లక్షలు వెచ్చించి కొనుగోలు చేయడం ద్వారా ప్రజానీకానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని మేయర్ ప్రశ్నించారు. టీడీపీకి సరైన గుణపాఠం చెప్పేందుకు ఇప్పటికే ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. తాజా పరిణామాలతో టీడీపీని జనం మరింత అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఒక జెండాపై గెలిచి ఆ జెండాను పక్కనపెట్టి వ్యక్తిగత స్వార్థం కోసం ప్రలోభాలకు ఆశపడి మరో పార్టీలోకి మారడం అనేది నైతికత కాదన్నారు. పార్టీ మారిన వారు, పార్టీ మారేందుకు ప్రోత్సహించిన వారి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి వైఖరిపై తమ పార్టీ సీరియస్‌గా ఉందని, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పార్టీ మారిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నామన్నారు. మంచి జరిగితేనే తమకు ఓటు వేయమని చెబుతున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయనతో పాటు స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అండతోనే తామంతా కార్పొరేషన్ ఎన్నికల్లో గెలవడం జరిగిందని మేయర్ వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి పట్టాలు ఇస్తే.. వాటిని దొంగ పట్టాలంటూ ప్రజల్లో అలజడి సృష్టించాలనే టీడీపీ యత్నాలు సాగకపోవడంతో చివరకు కార్పొరేటర్లను కొనుగోలు చేస్తూ కుయుక్తులకు టీడీపీ నాయకులు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. తన ఊపిరి ఉన్నంత వరకు బాలినేని శ్రీనివాసరెడ్డి వెంటే ఉంటానని ఆమె స్పష్టం చేశారు.

మా వద్ద ఉన్నప్పుడు అవినీతి పరులు మీ వద్దకు వస్తే సచ్చీలురు అవుతారా..?

డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు మాట్లాడుతూ సంతలో పశువులను కొన్నట్లుగా కార్పొరేటర్లను కొనాలనుకోవడం అప్రజాస్వామికమని అన్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వడం సాధ్యపడదని టీడీపీ వారు సంబరపడ్డారని, కానీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పోరాడి మరీ రూ.230 కోట్లు తెప్పించి పేదల కల సాకారం చేశారని తెలిపారు. ఇది టీడీపీకి మింగుడుపడక తప్పుడు విధానాలకు పాల్పడుతోందన్నారు. పట్టాలు ఇవ్వడం మాత్రమే కాకుండా అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.75 కోట్లు, పైపులైన్ నిర్మాణానికి మరో రూ.50 కోట్లు వెరసి మరో రూ.125 కోట్లను కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారన్నారు. దీంతో టీడీపీకి పతనం తప్పదని అర్థమైందని, గతిలేక కార్పొరేటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభాలకు గురిచేయడం ద్వారా టీడీపీలో చేర్చుకుంటున్నారని విమర్శించారు. తమ పార్టీలో ఉన్నప్పుడు కొంతమంది కార్పొరేటర్లు స్థలాలను కబ్జా చేశారంటూ సాక్షాత్తూ ఇదే టీడీపీ నాయకులు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారని, అదే విధంగా బినామీ రుణాలు పొందారంటూ తీవ్ర ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ, నేడు వారినే టీడీపీలోకి చేర్చుకోవడం ద్వారా వారు సచ్చీలురుగా మారారా అంటూ డిప్యూటీ మేయర్ ప్రశ్నించారు.

23వ డివిజన్ కార్పొరేటర్ ఇంతిజార్ మాట్లాడుతూ లక్షలు ఇస్తామంటూ కార్పొరేటర్లను ప్రలోభపెట్టడం సరికాదని, టీడీపీ నాయకులు ఇటువంటి వ్యవహారాలు మానుకోవాలని హితవు పలికారు. 14వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ పదిరోజుల క్రితం వాసన్నకు సంఘీభావం తెలిపి ఇప్పుడు పార్టీ మారడం ద్వారా మీ డివిజన్ ప్రజలకు మీరు ఏమని సమాధానం చెబుతారంటూ పార్టీ మారిన కార్పొరేటర్లను ప్రశ్నించారు. మనస్సాక్షిని చంపుకుని జీవించడం సరికాదని, ప్రలోభాలకు లొంగి జీవించడం తమ వల్ల కాదని అన్నారు. 50వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య మాట్లాడుతూ బాలినేని లాంటి గొప్ప నాయకుడిని భవిష్యత్తులో చూడలేమన్నారు. ప్రతి మీటింగ్‌లో తాను నిజాయితీపరుడ్ని అని చెప్పుకునే దామచర్ల జనార్దన్ ఇలాంటి నీతిమాలిన చర్యలకు ఎందుకు పాల్పడ్డారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి డివిజన్లలో అభివృద్ధి పనులు చేసి తామంతా మంచి పేరు సంపాదించుకున్నామని, అదే తమకు అలంకారం, ఆస్తి అని అన్నారు. 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితం వాసన్నతోనే సాగుతుందన్నారు. ఉంటే వాసన్న వెంట ఉంటానని, లేదంటే రాజకీయాలకు స్వస్తి పలుకుతానని అన్నారు. అంతే తప్ప మరో పార్టీ వైపు చూసే ప్రశ్నే లేదన్నారు. కేవలం తమను మనస్తాపానికి గురిచేయాలనే ఉద్దేశంతోనే టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని, దానిని కార్పొరేటర్లమంతా సమిష్టిగా తిప్పికొడతామని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వాసన్న భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పసుపులేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే నా నమ్మకం..నా ధైర్యం!

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు



మాట్లాడుతున్న అన్నా రాంబాబు, పక్కన జంకె, హనుమారెడ్డి

మార్కాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఆదేశాల మేరకే ఆయన సేవకునిగా మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మీ ఆశీస్సులు అందించి ఈ నెల 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన మార్కాపురం మండలం బొందలపాడు పంచాయతీలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్న హనుమారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. తన బలం.. తన ధైర్యం.. జగనన్నేనని అన్నా రాంబాబు అన్నారు. మార్కాపురం నియోజకవర్గాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వెన్న హనుమారెడ్డి స్వగ్రామం బొందలపాడు నుంచి తనకు ఎక్కువ మెజారిటీ వచ్చేలా అందరూ సహకరించాలని కోరారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ఓటేస్తే కచ్చితంగా మంచి జరుగుతుందని, ఆ ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడటంతో పాటు భావితరాల వారికి ఉపయోగపడుతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ఎటువంటి రికమెండేషన్ లేకుండా అన్నీ ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందాయని, మళ్లీ అవన్నీ కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎంగా గెలిపించుకుందామని చెప్పారు. వెన్న హనుమారెడ్డి మాట్లాడుతూ బొందలపాడు వైఎస్సార్ సీపీకి పెట్టని కోటలాంటిదని, 13న జరిగే ఎన్నికల్లో గ్రామస్తులు ఐక్యంగా ఉండి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని కోరారు. గ్రామంలో కార్యకర్తలు వీరికి ఘన స్వాగతం పలికారు. తర్లుపాడు జెడ్పీటీసీ వెన్న ఇందిర, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది ప్రమీలారెడ్డి, సర్పంచ్ తుమ్మా రమణమ్మ, తుమ్మా వెంకటేశ్వరరెడ్డి, లయోలా చెంచిరెడ్డి, చదలవాడ రమణారెడ్డి పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలి

- సార్వత్రిక ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్



ఈతముక్కల హైస్కూల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న హసీబ్ ఉర్ రెహమాన్

కొత్తపట్నం: ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని సార్వత్రిక ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్, ఐపీఎస్ హసీబ్ ఉర్ రెహమాన్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కొత్తపట్నం మండలంలో కొత్తపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల కొత్తపట్నం రెడ్డిపాలెం, కె.పల్లెపాలెం, ఈతముక్కల పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగడానికి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, బారికేడింగ్, ఇతర ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ఓటరు స్వేచ్ఛాయుత వాతావారణంలో నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి భద్రతాపరమైన లోపాలు, అవరోధాలు ఉన్నా.. వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని వివరించారు. తన ఫోన్ నంబర్ 9281034495కు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఆయన వెంట కొత్తపట్నం ఎస్సై బి.సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తొలిరోజు 500 పోస్టల్ బ్యాలెట్ల వినియోగం



ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులు

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు శనివారం 500 ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో సుమారు 2,168 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓట్ల పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు 500 మంది ఓటు హక్కును వినియోగించుకోగా.. మిగిలిన వారు 5,6,7 తేదిల్లో కూడ ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. 5,6 తేదీల్లో ఓపీఎస్‌లకు ఎక్కువగా ఉంటారని, 7 తేదీ అదర్స్ (పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల ఉద్యోగులు) ఉంటారని అధికారులు చెప్పారు. ఎన్నికల అధికారి, ఆర్డీఓ పి జాన్ ఇర్విన్ పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ వేసిన పోస్టల్ బ్యాలెట్‌ల బాక్సులను స్ట్రాంగ్ రూం లలో భద్రపరిచారు.

కొండపి నియోజకవర్గ అభివృద్ధి సురేష్‌తో సాధ్యం



కొండపిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదిమూలపు విశాల్



టంగుటూరు పోతుల చెంచయ్య నగర్‌లో ప్రచారంలో నిర్వహిస్తున్న ఆదిమూలపు స్త్రిస్టి

టంగుటూరు: నియోజకర్గ అభివృద్ధి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తోనే సాధ్యమని ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్ అన్నారు. టంగుటూరులోని వాణీ నగర్, సెంటర్, పోతుల చెంచయ్య నగర్‌లో శనివారం తన సోదరి ఆదిమూలపు స్త్రిస్టితో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మరలా కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్నను చేసుకోవడానికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలన్నారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సోమేపల్లి మురళి, కో ఆప్షన్ మెంబర్ షేక్ నజీర్ బాషా, శిఖా సుబ్బారావు, బొడ్డు రవీంద్ర, బిళ్ళా అనీల్, షేక్ మౌలాలి, షేక్ మాచారం చిన్నా, బిళ్ళా శ్రీకుమార్, తేళ్ళ డేవిడ్‌రాజు, బిళ్ళా మనోజ్, తన్నీరు వీరనారాయణ, పందిటి ఆశోక్, కనమాల బాబు, ముద్రగడ్డ రాజశేఖర్, కనమాల బాబు, పులిచర్ల హరీషరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి ఒక్క చాన్స్ ఇవ్వండి

కొండపి (సింగరామకొండ): మండల కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు తన తండ్రి రాష్ట్ర పురపాలక, పట్టణభివృద్ధి శాఖ మంత్రి వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని ఆయన కుమారుడు ఆదిమూలపు విశాల్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని సాయి నగర్‌లో పర్యటించారు. విశాల్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు తమ విజయానికి కారణమవుతాయని, ఆదిమూలపు సురేష్ కొండపిలో తప్పక విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, ఆరికట్ల హరినారాయణ, శేఖర్ రెడ్డి, కొర్నేలు, వసంత్, కృష్ణా రెడ్డి, కోటిరెడ్డి, శేషు, ఇస్సాకు, యోగయ్య, దావీదు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

కొండపి (సింగరాయకొండ): కొండపి నియోజకవర్గ స్థాయి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్.దినేష్ కుమార్ శనివారం సందర్శించి పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉంచిన విధానం, పోస్టల్ బ్యాలెట్ ఏ విధంగా వేయాలో ఓటర్లకు తెలియజేసేలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ప్రత్యేక షామియానాలు, కుర్చీలు, హెల్ప్ డెస్క్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ అనంతరం ఓట్లను భద్రపరచేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఏఆర్‌వో బి.కిరణ్ కుమార్, కొండపి ఎస్సై కృష్ణ బాజీ బాబు, నోడల్ అధికారులు ఉన్నారు.

ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డిని గెలిపించండి



ఊళ్లపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల సుప్రజ

సింగరాయకొండ: మండలంలో పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలంటే వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీ అంబేద్కర్ నగర్‌లో శనివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం వలన కలిగే ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, ఎంపీటీసీలు పురిణి శ్రీనివాసుల రెడ్డి, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, పీవీ రెడ్డి, పాకనాటి రమణారెడ్డి, బిళ్లా కోటేశ్వరరావు, ఆరేటి లక్ష్మి నారాయణ, అరవశ్రీను, కుర్రు నరసింహారావు, జి. అంకమరెడ్డి, పురిణి దేవ పాల్గొన్నారు.

అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు



గోగులపల్లెలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రామానాయక్, పక్కన ఎస్సై



గోగులపల్లె గ్రామంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న సీఐ, ఎస్సై

సీఎస్‌పురం (పామూరు): సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని, ఎవరైనా ఎన్నికల వేళ అలజడులు సృష్టించేందుకు యత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ యం.రామానాయక్ హెచ్చరించారు. మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో శనివారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామానాయక్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందన్నారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించినట్లు, దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బి.ప్రేమ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల మధ్య చిచ్చు పెడుతున్న స్వామి



జగన్‌ను గెలిపించాలని కరపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోటి మాదిగ

సింగరాయకొండ: దళిత కులాల మధ్య చిచ్చు పెడుతున్న కొండపి ఎమ్మెల్యే స్వామిని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కోటి మాదిగ మాట్లాడుతూ ఇప్పటికి నాలుగు ఎన్నికల్లో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి గత మూడు ఎన్నికల్లో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించలేదని, కానీ ఈసారి జరుగుమల్లి మండలం వావిలేటిపాడులో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి దళితుల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. మరో పక్క మంత్రి ఆదిమూలపు సురేష్ దళిత ఆత్మీయ సమావేశం నిర్వహించి తన గెలుపు కోసం దళితులంతా కృషి చేయాలని కోరారన్నారు. విద్యావంతుడు, స్నేహశీలి, బడుగు బలహీన వర్గాల కష్టాలు తెలిసిన వ్యక్తి ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపు ఇచ్చారన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు అంతా సురేష్ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగనన్నను గెలిపించాలని కోరుతూ కరపత్రికను ఆవిష్కరించారు. కొండపి ఇన్‌చార్జి రేణుమాల మాధవ్, మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్, మోజెస్, మనోహర్, వినోద్, మరియాదాస్ పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 298

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 298 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. వ్యాపారులు అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకళ్ళ గుంటకు చెందిన రైతులు 1011 బేళ్ళు తీసుకొని రాగా 895 బేళ్ళు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 116 బేళ్ళను తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 298, కనిష్ట ధర రూ. 205, సరాసరి ధర రూ. 250.42 పలికింది. వేలంలో 22 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు నిర్వహించిన వేలంలో శనివారం అత్యధిక ధర రూ. రైతులకు దక్కిందన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 297

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 297 పలికింది. కారుమంచి కస్తరు గ్రామాలకి చెందిన రైతులు 803 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 770 కొనుగోలు జరిగగా, 33 బేళ్ల తిరస్కరణ జరిగాయి. వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

సంక్షేమ సారథికి మరోమారు పట్టం కడదాం


ఎ.కొత్తపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): అభివృద్ధి, సంక్షేమ సారథి సీఎం వైఎస్‌.జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు సీఎంగా పట్టంకడదామని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌ సీపీ నాయకుడు కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని అంబవరం, ఎ.కొత్తపల్లె గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌ సీపీకి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు స్థానిక ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్‌ ఎంపీపీలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్‌.జగన్‌మోహన్‌రెడ్డి అని, ప్రతి పేద ఇంటికి వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం వచ్చాక వివిధ పథకాల కింద రూ.లక్ష నుంచి రూ.8 లక్షల వరకు పథకాల లబ్ధి చేకూరిందని చెప్పారు. సచివాలయాలు, హెల్త్‌క్లినిక్‌, రైతుభరోసా కేంద్రాలు నిర్మించి పాలనను ప్రజల దరిచేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలన కావాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని, దీనికోసం ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్‌ దద్దాల నారాయణ, ఎంపీగా డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వైస్‌ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, యూత్‌ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, టీయూసీ మేకల బాలుయాదవ్‌, మైనారిటీ సెల్‌ రాష్ట్ర కార్యదర్శి షేక్‌.బుజ్జి, భైరవకోన ఆలయ చైర్మన్‌ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్‌ దుగ్గిరెడ్డి జైరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమ్మనేతి సబ్బుమ్మ, బొట్లా చిరంజీవి, సంగిశెట్టి వాసు, తోట అశోక్‌, మితికాల గురవయ్య, బసివి చంద్రశేఖర్‌, ఆలా రామసుబ్బయ్య యాదవ్‌, వాడా లక్ష్మిరెడ్డి, అద్దంకి రమణయ్య, కత్తులపల్లి రమణారెడ్డి, బత్తుల శ్రీను, నల్లి నరసింహులు, షేక్‌.గౌస్‌, పి.సుబ్బరామయ్య, ఫక్రుద్దీన్‌, పులి మాల్యాద్రి, శేఖర్‌, బి.రమణయ్య, చోడా సుధాకర్‌రెడ్డి, ఇండ్లా బాలయ్య, జి.రమేష్‌, ఎం.శ్రీను, వెంకటాద్రి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీలో చేరికలు


కండువాలు కప్పిన డాక్టర్‌ అశోక్‌ కుమార్‌ రెడ్డి

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు గ్రామానికి చెందిన లక్కంరాజు కిషోర్‌తో పాటు మరో కుటుంబాలు వైఎస్సార్‌ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి డాక్టర్‌ అశోక్‌కుమార్‌ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మూలగుంటపాడు-2 సచివాలయ కన్వీనర్లు గుండాల విజయ భాస్కరరెడ్డి, రాయి క్రాంతి కుమార్‌, దామవరపు సంధ్య, రాంబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలి


ఇంటింటి ప్రచారం చేస్తున్న లక్ష్మీరెడ్డి

పీసీపల్లి: నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని బద్దెల లక్ష్మీరెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌ మనకోసం 139 సార్లు బటన్‌ నొక్కారని, ఆయన కోసం మనం రెండుసార్లు బటన్‌ నొక్కి ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

అక్రమ మద్యం నిల్వలపై దృష్టి సారించండి

సింగరాయకొండ: అక్రమ మద్యం నిల్వలపై దృష్టి సారించాలని సెబ్‌ నెల్లూరు జోనల్‌ డిప్యూటీ కమిషనర్‌ కె. హేమంత్‌ నాగరాజు సిబ్బందికి సూచనలు చేశారు. స్థానిక సెబ్‌ సర్కిల్‌ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హేమంత్‌ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయం కావటంతో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం సరఫరా అవుతున్నాయని సమాచారం వస్తుందన్నారు. ఏ గోడౌన్‌లో నిల్వ చేస్తున్నారో పసిగట్టి దాడులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఐ ఆర్‌. నరహరిరావు, ఎస్సై సీహెచ్‌ దయాకర్‌, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరిక


టీడీపీ వారిని వైఎస్సార్‌సీపీలో చేర్చుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కదిరి, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని వి.బైలు గ్రామం టీడీపీకి చెందిన పలు కుటుంబాలవారు శనివారం ఆ పార్టీని వీడి వైఎస్సార్‌ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మండలంలోని అంబవరం కొత్తపల్లె గ్రామంలో మండలపార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరిన జమకాల అనిల్‌తో పాటు పలు కుటుంబాల వారికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకుడు కదిరి బాబూరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై వైఎస్సార్‌ సీపీలో చేరినట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యేగా డాక్టర్‌ దద్దాల నారాయణ యాదవ్‌, ఎంపీ అభ్యర్థి డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్‌ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, యూత్‌ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, టీయూసీ మేకల బాలుయాదవ్‌, మైనారిటీ సెల్‌ రాష్ట్ర కార్యదర్శి షేక్‌.బుజ్జి, భైరవకోన ఆలయ చైర్మన్‌ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్‌ దుగ్గిరెడ్డి జైరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, బొట్లా చిరంజీవి, బసవి చంద్రశేఖర్‌, ఆలా రామసుబ్బయ్యయాదవ్‌, పలువురు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి


వెలిగండ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజుభార్గవి

వెలిగండ్ల: ఫ్యాను గుర్తుకు ఓటు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజుభార్గవి కోరారు. వెలిగండ్ల పంచాయతీలోని ఇందిరా కాలనీ, తాడివారిపల్లి, ఎస్సీ కాలనీల్లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వైఎస్సార్‌ సీపీ వస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్‌ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్‌ టీ సురేష్‌బాబు, వైఎస్సార్‌ సీపీ నాయకులు వై నాగూర్‌ యాదవ్‌, సయ్యద్‌ హమీద్‌, టీ నవకుమార్‌, టీ నాని, యర్రంరెడ్డి సుబ్బారెడ్డి, షేక్‌ జిలానీ, అయినకోట రంగయ్య, యెలికె రమణయ్య, మీరావలి, గంజి రవీంద్ర పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు


దాసరిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి, నేతలు

హనుమంతునిపాడు: చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని ఎంపీపీ గాయం సావిత్రి, వైఎస్సార్‌ నాయకులు అన్నారు. మండల పరిధిలోని దాసరిపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టి రూ.లక్షల కోట్లు వారి ఖాతాలో జమ చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసం ఇంత ఖర్చు చేయలేదన్నారు. జగనన్న మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మ కన్వీనర్‌ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యూత్‌ అధ్యక్షుడు గ్రామ సర్పంచ్‌ భవనం క్రిష్టారెడ్డి, వైస్‌ ఎంపీపీ రుద్రపాటి శోభ, ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, మండల మహిళా మండలి అధ్యక్షుడు కస్తాల బాలాజీ, సింగిల్‌ విండో డైరెక్టర్‌ కస్తాల బాలాజీ, సర్పంచ్‌ సంఘ అధ్యక్షుడు ఎస్‌ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, గృహసారథుల కన్వీనర్‌ మద్ది తిరుపతయ్య, మాజీ కోఆప్షన్‌ సభ్యులు షేక్‌ మౌలాలీ, ఉపసర్పంచ్‌ ఏరువ వెంకటరెడ్డి, నాయకులు భవనం లక్ష్మీరెడ్డి, భవనం మహనంధి, కుందురునారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

88 మంది వలంటీర్లు రాజీనామా


రాజీనామా చేసిన వలంటీర్లు


పాకల గ్రామ వలంటీర్లు రాజీనామా చేసిన దృశ్యం


సోమరాజుపల్లి వాలంటీర్లు

సింగరాయకొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 88 మంది గ్రామ వలంటీర్లు శనివారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. పాకల-2 సచివాలయం 10 మంది, పాకల-1 సచివాలయం 13 మంది, శానంపూడి-16 మంది, సింగరాయకొండ-4 నుంచి 5 గురు, కనుమళ్ల నుంచి 8 మంది, ఊళ్లపాలెం నుంచి 7 గురు, మూలగుంటపాడు-2 నుంచి ఒకరు, మూలగుంటపాడు-1 నుంచి ఇద్దరు, సోమరాజుపల్లి నుంచి 10 మంది, సింగరాయకొండ-1 నుంచి 6 గురు, బింగినపల్లి పంచాయతీ నుంచి 10 మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ నగేష్‌ కుమారి తెలిపారు. వీరంతా ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ మాకు ఒక గుర్తింపు తీసుకుని వచ్చిన జగనన్న గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.

13 మంది వలంటీర్ల రాజీనామా

కొండపి (సింగరాయకొండ): మండల పరిధిలోని 13 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పాల్గొనకూడదని అనడంతో, 2024లో తిరిగి జగన్‌ మోహన్‌ రెడ్డిని మరలా రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో, కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌, ఒంగోలు పార్లమెంట్‌ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డి గెలుపు కోసం తమవంతుగా కృషి చేయడానికి రాజీనామ చేశామన్నారు. కొండపి-1 సచివాలయంలో 11 మంది, కొండపి-2 (కట్టవారిపాలెం) సచివాలయంలో ఇద్దరు రాజీనామ చేశారు.


సింగరాయకొండ-1 వలంటీర్లు


బింగినపల్లి వలంటీర్లు


సింగరాయకొండ-4 సచివాలయం వలంటీర్లు


ఊళ్లపాలెం వలంటీర్లు

పోలైన పోస్టల్‌ బ్యాలెట్‌ ఓట్లు 330

కొండపి (సింగరాయకొండ): తొలి రోజు కొండపి నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలో 330 పోస్టల్‌ బ్యాలెట్‌ ఓట్లు పోలయినట్లు ఆర్‌ఓఏ కుమార్‌ తెలిపారు. తొలి రోజు పీఓ, ఏపీఓలు 316 మంది, 14 మంది పోలీస్‌ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. వేసవి దృష్ట్యా ఓటర్లకు మంచి నీరు, ఓఆర్‌ఎస్‌లు, మెడికల్‌ సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

పీసీపల్లి: అనుమతి లేకుండా అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే రామాపురానికి చెందిన ఇద్దరు స్కూటీపై పీసీపల్లి నుంచి గుదేవారిపాలేనికి 40 క్వార్టర్ల మద్యం తరలిస్తుండగా ఎస్సై రమేష్‌ బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నగదు, అక్రమంగా మద్యం సరఫరా చేస్తే వారిపై క్రిమినల్‌ చర్యలు తీసుకుంటామన్నారు.